క్లుప్తంగా

విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయంజాల్: తుర్కయంజాల్ సబ్ స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జై సూర్యపట్నం, ఆదిత్యా నగర్, టీచర్స్ కాలనీ, స్వామి నారాయణ నగర్, హరితపురి కాలనీలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 6 గంటల వరకు గుర్రం గూడ ఫీడర్ మరమ్మతుల కారణంగా బాలాజీ నగర్, గడ్డం ఎన్‌క్లేవ్, శ్రీనివాస పురం, గుర్రంగూడ పాత గ్రామం, అల్మాస్ గూడ రోడ్డు పరిసర ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

డీసీసీబీ వైస్ ఛైర్మన్



విద్యార్థులతో డీసీసీబీ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయంజాల్: కరాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని డీసీసీబీ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని వీఎస్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటేతో శారీరకంగా, మానసికంగా ధృడంగా మారుతారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొంతం యాదిరెడ్డి, మేతరి శంకర్, కరాటే మాస్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖబరస్థాన్‌ను రద్దు చేయాలి

బీజేపీ మండల అధ్యక్షుడు తిర్మణీ రవిగౌడ్



మాట్లాడుతున్న రవిగౌడ్

తలకొండపల్లి: ఖానాపూర్ గ్రామ పంచాయతీ ప్రభుత్వ భూమిలో మంజూరైన ఖబరస్థాన్‌ను రద్దు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తిర్మణీ రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి 42 ఎకరాల్లో ముస్లింలకు ఖబరస్థాన్ నిర్మించాలని ఇటీవల ప్రభుత్వం జీఓ జారీ చేసిందని, దాన్ని వెంటనే రద్దు చేసి ఆ ప్రాంతంలో ప్రజావసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాల నిమిత్తం ఆ స్థలాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, తాలుకా కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్, సుదర్శన్, హరికాంత్, విజయ్, హహేశ్ పాల్గొన్నారు.

పలువురి పరామర్శ



నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆమనగల్లు: మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ ఏడీఏ పంజుగుల వెంకటేశ్వర్లుగౌడ్ భార్య వాణి ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న గౌడసంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వాణి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల ఎంపీటీసీ కొత్త పాండుగౌడ్, యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మండల గౌడసంఘం అధ్యక్షుడు నర్సింహాగౌడ్, వెంకటయ్యగౌడ్, కొప్పుల జగన్‌గౌడ్, యాదయ్యగౌడ్, బాలయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజ సత్సంగ్



గురుపూజలో సత్తయ్య, ప్రతాప్ తదితరులు

తుర్కయంజాల్: జాంబ పురాణం శ్రామిక కులాల, సామాజిక సాంస్కృతిక చరిత్ర అని డీసీసీబీ వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజ సత్సంగ్ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుల పురాణాధ్యయనం అంటే సమాజ అధ్యయనమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు తూళ్ల నరసింహా గౌడ్, బీఎస్పీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు, బీఆర్ఎస్ నాయకులు కొంతం యాదిరెడ్డి, మేతరి శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు పచ్చజెండా..!

- ప్రారంభం కానున్న రహదారి పనులు
- 3.5కిలోమీటర్ల పనులకు రూ.4.50కోట్లు మంజూరు
- పెద్దఅంబర్‌పేట–పసుమాముల రోడ్డుకు మోక్షం



పెద్దఅంబర్‌పేట–పసుమాముల రోడ్డు

అబ్దుల్లాపూర్‌మెట్: రోజురోజుకు నగరంలో ఇరుకురోడ్లతో ఇబ్బందులు పడుతున్నారు. గంటల కొద్దీ ట్రాఫిక్ జ్యాం అవుతుంది. ఇరుకుగా ఉన్న రోడ్లను విస్తరించి సమస్య పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు ప్రభుత్వ అధికారులతో మొర పెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానంగా పెద్దఅంబర్‌పేట–పసుమాముల రోడ్డు కూడా ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అడుగు ముందుకు పడాలంటే గంటల్లో ప్రయాణం చేయాలి. ఇక్కడ క్రమక్రమంగా కాలనీలు పెరుగుతుండడంతో అదే స్థాయిలో వాహనాల రాకపోకలు కూడా పెరుగుతుంది. పెద్దఅంబర్‌పేట–పసుమాముల రోడ్డుతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో పాటు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. పెద్దఅంబర్‌పేట–పసుమాముల రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ స్థానిక ప్రజాప్రతినిధులు పలుమార్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి ద్వారా ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించిన మంత్రి హెచ్‌ఎండీఏ నుంచి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మొత్తం3.5 కిలోమీటర్ల రోడ్డు విస్తరణతో పాటు బీటీ నిర్మాణానికి గాను రూ.4.50కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. రోడ్డు విస్తరణ పూర్తయితే ఆయా గ్రామాలతో పాటు కాలనీలు, పరిసర గ్రామాల ప్రజలు విజయవాడ జాతీయ రహదారికి చేరుకునేందుకు అనువుగా ఉండనున్నది. అయితే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లు వేసినట్లు అధికారులు పేర్కొన్నారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తారని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో పెద్దఅంబర్‌పేట–పసుమాముల రోడ్డు పనులకు మోక్షం కలగనుంది.

నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం..

స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు రూ.4.50కోట్ల నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం. ఈ నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఇబ్బందులు తప్పనున్నాయి. తమ విజ్ఞప్తిని స్వీకరించి రోడ్డు నిర్మాణానికి సహకరించిన మంత్రి కేటీఆర్‌కు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలకు పెద్దఅంబర్‌పేట పురపాలక ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

– సిద్దంకి కృష్ణారెడ్డి, కౌన్సిలర్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



మాట్లాడుతున్న అనురాధ

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంలో బీటీరోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 8.24 కోట్లు మంజూరు చేసిందని జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ చెప్పారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనురాధ మాట్లాడుతూ పోలెపల్లి గేటు నుంచి సింగంపల్లి మీదుగా ఆకుతోటపల్లి వరకు రూ.3 కోట్లు, పోలెపల్లి గేటు నుంచి మంగళికుంటతండా బీటీరోడ్డు మరమత్తులకు రూ.64 లక్షలు, జంగారెడ్డిపల్లి నుంచి చంద్రాయణపల్లి వరకు రూ.3.10 కోట్లు, పోలెపల్లి నుంచి కొత్తకుంట తండా వరకు రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని ఆమె చెప్పారు. త్వరలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఈ పనులను ప్రారంభిస్తారని ఆమె వివరించారు. మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దోనాదుల కుమార్, పరమేశ్, రాజు, కేశవులు, వెంకటయ్య, సైదులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గొర్రె, మేకల పంపిణీ వేగవంతం చేయాలి

అభివృద్ధి కమిటీ మండల ప్రధాన కార్యదర్శి పెంటయ్య



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

తలకొండపల్లి: గొర్రెలు, మేకల పంపిణీని వేగవంతం చేయాలని గొర్రెల మేకల అభివృద్ధి కమిటీ మండల ప్రధాన కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు చిన్న మల్లయ్య అధ్యక్షతన గొర్రెల, మేకల పంపిణీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత పంపిణీ చాలా ఆలస్యమైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గొల్ల, కురుమ, యాదవ్‌లు పని లేక పస్తులుండే పరిస్థితి దాపురించిందన్నారు. రెండో విడత పంపిణీలో దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. గొర్ల యూనిట్‌ల కోసం ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలని కోరారు. డీడీలు చెల్లించిన లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్న మల్లయ్య, కోశాధికారి తిరుపతి, పడకల్ పెంటయ్య, మల్లేశ్, శ్రీను, సీఎంపీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి నిరంతర కృషి

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్



సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: కడ్తాల్ మండలాన్ని నిరంతరం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. ఆదివారం వాస్‌దేవ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారం తండాలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తండాలు, గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ సర్పంచ్ కమ్లీ బీచ్యానాయక్, ఉప సర్పంచ్ రవికుమార్, వార్డు సభ్యులు కిషన్, పాండు, బద్యానాయక్, జైపాల్‌నాయక్, లక్ష్మన్, శ్రీను, హరి, అరుణ్‌కుమార్, రాజేందర్, పాల్గొన్నారు.

దళితబంధు తరహాలో గౌడబంధు



మాట్లాడుతున్న అల్లాజీగౌడ్

గౌడసంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్

ఆమనగల్లు: గౌడ కులస్థులను ఆదుకోవడానికి దళితబంధు తరహాలో గౌడబంధు పథకం అమలు చేయాలని కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గ గౌడసంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్ డిమాండ్‌చేశారు. ఆమనగల్లు పట్టణంలోని భవానీ గార్డెన్స్‌లో ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గ గౌడసంఘం, గౌడ యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్థులకు గౌడబంధు పథకం అమలు చేయాలని, ఎక్సైజ్ పాలసీలో భాగంగా వైన్‌షాపుల కేటాయింపులో 14 శాతం రిజర్వేషన్ అమలు చేసినందునా సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా చుక్క అల్లాజీగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. వైన్‌షాపుల కేటాయింపులో టెండర్ల రుసుమును రద్దు చేయాలని లేదా దరఖాస్తులో వైన్ షాపు రాని పక్షంలో తిరిగి రూ.2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్థులకు న్యాయం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారంగా బీసీ యాక్ట్‌ను కూడా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన యాచారం వెంకటేశ్వర్లుగౌడ్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో గౌడసంఘం కల్వకుర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ విజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు రుక్కులుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జగన్‌గౌడ్, కోశాధికారి రవీందర్‌గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గంగారవీందర్‌గౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాలు, తండాల అభివృద్ధే లక్ష్యం



రాందుగ్యాలలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: గ్రామాలు, గిరిజన తండాల అభివృద్ధే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చెప్పారు. మాడ్గుల మండలం రాందుగ్యాల, మేగ్యతండా, బోద్యతండా, కోలుబావితండాలలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మేగ్యతండాలో ముత్యాలమ్మ, హనుమాన్ దేవాలయం, కోలుబావి తండాలో ముత్యాలమ్మ గుడి, బోద్యతండాలో బోరు వేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దిల్వార్‌ఖాన్‌పల్లి గ్రామంలో నిరుపేద మహిళ మల్లమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, రామకృష్ణారెడ్డి, హరిలాల్, సోమశేఖర్, కృష్ణమోహన్, రంగమ్మ, రాజు, శ్రీను, రమేశ్, రోషన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమక్షంలో ముర్తుజపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఉన్నత చదువుకు ఉప్పల ట్రస్టు చేయూత



భవానికి సాయం అందించిన వెంకటేశ్

తలకొండపల్లి: ప్రతిభ గల అమ్మాయిల చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూత నందిస్తున్నాడు. గ్రామ నాయకుల భవానీ పరిస్థితిని తెలుసుకొని ఆమె చదువుకయ్యే ఖర్చులను ట్రస్టు ద్వారా భరిస్తానని భరోసా కల్పించారు. పై చదువుల కోసం వెళ్తున్న ఆమెకు ఆదివారం హైదరాబాద్‌లో ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్‌నాయక్, ఎంపీపీ తిర్మణీ నిర్మలాశ్రీశైలంగౌడ్, శ్రీశైలం, విజయ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ దేవాలయ నిర్మాణానికి..

బల్సులపల్లి తండాలో సేవాలాల్ మహరాజ్, మేరీ మాతా, లింగ మసంద్ మహరాజ్, హనుమాన్, కాళీమాతా దేవాలయాలను నిర్మిస్తున్నారు. జెడ్పీటీసీ వెంకటేష్ ఈ దేవాలయాల నిర్మాణాలకు రూ.2 లక్షలు విలువ చేసే సిమెంట్, స్టీల్, కాంక్రీట్, ఇసుక, ఇటుక, తదితర మేటీరియల్ అంజేశారు. దేవాదాయ కమిటీ ఛైర్మన్ దాసునాయక్, రవి నాయక్, రమేష్‌నాయక్, శత్రునాయక్, లాలూ నాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే లక్ష్యం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



యాచారం: మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలిసిన ఎస్ఐ ఉద్యోగాలు సాధించిన యువత

యాచారం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా ఎంకేఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో పలు పోస్టులకు, ఇతర ఉద్యోగాల నిమిత్తం ఎంపికైన ధర్మన్నగూడెంకు చెందిన రావుల శివ (సబ్ జైలర్), నందివనపర్తి గ్రామానికి చెందిన జెనిగ రమేశ్ (ఎస్పీఎఫ్ ఎస్ఐ), మాల్ గ్రామానికి చెందిన మహ్మద్ సోహెల్ (సివిల్ ఎస్ఐ)లు ఆదివారం ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నిట్టు జగదీష్, జెర్కోని రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

ఇబ్రహీంపట్నం: ఎంకేఆర్ ఫౌండేషన్‌లో ఉచిత శిక్షణ పొంది ఎస్ఐ పోస్టులకు ఎంపికైన పలువురు అభ్యర్థులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలను తెలియజేశారు. ఎంకేఆర్ ఫౌండేషన్‌ను స్థాపించి తమకు ఉచిత శిక్షణ ఇచ్చినందుకు తాము ఎస్ఐ పోస్టులకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి రుణపడి ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకేఆర్ ఫౌండేషన్ కార్యదర్శి జెర్కోని రాజు, బీఆర్ఎస్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, రమేష్ పాల్గొన్నారు. శిక్షణ తరగతులు నిర్వహించిన టీచర్ వెంకట్‌ను ఎస్ఐ అభ్యర్థులు సన్మానించారు.

మండలం సాధించే వరకు పోరాటం ఆగదు

వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం సాధించే వరకు పోరాటం చేస్తామని వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి అన్నారు. మండలం ప్రకటించే వరకు దీక్షలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారం కూడా కొనసాగించారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, అనంతరాములు, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత డేవిడ్, దామోదర్, రాజు, బాబు, బాలస్వామి, రాములయ్య, రేణురెడ్డి, నాగయ్య, మల్లయ్య, పవన్ వాల్మీకీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

తలకొండపల్లి: చీపునుంతల గ్రామంలో శనివారం రాత్రి ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కిరణ్‌పూలే సమక్షంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పవన్, అధికార ప్రతినిధిగా చెన్నయ్య, ఉపాధ్యక్షుడిగా విజయ్‌కుమార్, శివ, ప్రధాన కార్యదర్శిగా స్వామి, కార్యదర్శుడిగా నవీన్, ప్రచార కార్యదర్శులుగా శ్రీశైలం, కార్యవర్గ సభ్యుడిగా శ్రీకాంత్, గౌరవ సలహదారుడిగా మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌పూలే, జిల్లా కో కన్వీనర్ శ్రీకాంత్, నారాయణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సుచ్చుగుట్టతండాలో రూ.15 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్‌నాయక్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీతారాంనాయక్, ప్రసాద్, కిషన్, పాండు, రాంపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కంబాలపల్లి శాంతమ్మ శనివారం మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని ఆదివారం స్థానిక నాయకులు శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, వీరేశ్, వెంకటేశ్, యాదగిరి, నారయ్య, కృష్ణ, చంద్రకాంత్, భాస్కర్, శ్రీను తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సహకారంతో రూ.3 వేలను వారు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

నూతన గ్రామ కమిటీ ఎన్నిక



కడ్తాల్: నూతన కార్యవర్గం



ఆమనగల్లు: నూతనంగా ఎన్నికైన గౌడసంఘం

కడ్తాల్: ముద్విన్ గ్రామంలో కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ, కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్వాల పెద్ద మహేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఉడుతల జంగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్యగౌడ్, కార్యదర్శిగా సత్యనారాయణగౌడ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద వెంకటయ్యగౌడ్, చిన్న వెంకటయ్యగౌడ్, జెల్ల వెంకటయ్యగౌడ్, శంకరయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, యాదయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, సత్యానారాయణగౌడ్, దుర్గయ్యగౌడ్, నర్సింహగౌడ్, జంగయ్యగౌడ్, రాములుగౌడ్, శ్రీనుగౌడ్, రిషి గౌడ్ పాల్గొన్నారు.

గౌడసంఘం నూతన కార్యవర్గం

ఆమనగల్లు: మాడ్గుల మండలం గౌడసంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైఎస్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల గౌడసంఘం అధ్యక్షుడిగా నర్సింహాగౌడ్, ప్రధాన కార్యదర్శులుగా అరవింద్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా బాలయ్యగౌడ్, గౌరవాధ్యక్షుడిగా పర్వతాలుగౌడ్, ఉపాధ్యక్షుడిగా అశోక్‌గౌడ్, ఎల్లయ్యగౌడ్, వెంకటేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, దేవయ్యగౌడ్‌లను ఎన్నుకున్నారు.

కోరుట్లకు తరలిన పద్మశాలీలు



కోరుట్లకు తరలుతున్న పద్మశాలీసంఘం నాయకులు

ఆమనగల్లు: కోరుట్లలో జరిగిన పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి మహాసభకు ఆమనగల్లు నుంచి పలువురు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పద్మశాలీసంఘం నాయకులు మాట్లాడుతూ పద్మశాలీయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణయ్య, అప్పం శ్రీను, మామిడిశెట్టిరవి, శివలింగం, వాసు, భాస్కర్, యాదగిరి, అప్పి, శ్రీనివాస్, సత్యరాములు, తదితరులు పాల్గొన్నారు.

శేరిగూడలో పోచమ్మ అమ్మవారికి బోనాలు

ఫలహారబండి ఊరేగింపు



ఫలహార బండి ఊరేగింపులో బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్

ఇబ్రహీంపట్నం: శేరిగూడ గ్రామంలోని పోచమ్మ అమ్మవారి బోనాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఉరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టాలి

హస్తినాపురం: వనస్థలిపురం కమలానగర్ కాలనీలో కొన్నిరోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రోడ్లపై చీకటి అలుముకుంటోంది. ఫలితంగా రాత్రి వేళలో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు కాలనీవాసులు, ముఖ్యంగా మహిళలు జంకుతున్నారు. కాలనీలోని రోడ్డు నంబర్ 5,7 ల్లో 20 రోజులుగా వీధి దీపాలు పనిచేయడం లేదని, ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలోని స్ట్రీట్ లైట్లకు మరమ్మతు చేయించాలని కమలానగర్ కాలనీవాసులు కోరుతున్నారు.